ABN ఆంధ్రజ్యోతి

# ఆలరించిన సంగమం ఫెస్టివల్



ఉత్సవంలో ప్రముఖులు

అడయార్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ నృత్యకళాకారిణి బాలా దేవి పర్యవేక్షణలో కార్తీక్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 'సంగమం ఫెస్టివల్' ఆహూతులను అమితంగా ఆలరించింది. మైలాపూర్‌లోని భారతీయ విద్యా భవన్‌లో మంగళవారం ఈ నృత్య కార్యక్రమం జరిగింది. ఈ ఫెస్టివల్‌ను మూడు భాగాలుగా నిర్వహించారు. భారతీయ శాస్త్రీయ కళలు, గ్లోబల్ హార్మోనీ ద్వారా సంస్కృతులను ఏకం చేయడమే ప్రధాన లక్ష్యంగా సాగింది. ఈ ఫెస్టివల్ కళాత్మక కార్యక్రమాలకు అతీతంగా ఉంటుంది. యూఎస్‌ఏతో పాటు వివిధ ప్రాంతాల్లో ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించి విజయ వంతం చేయగా, తాజాగా నగరంలో నిర్వహించి విజయవంతం చేశారు.